# మీరు సమాజం నుంచి ఏమి నేర్చుకోవాలి

చినవీరభద్రుడు



ఎమెస్కో



సమాజం అంటే ఏమిటి?
నలుగురి కలయిక లేదా పదిమంది కలయిక.
నువ్వు కాక మరొకరు ఉన్నారన్న జ్ఞానాన్నే సమాజం అంటాం.

అలా చూస్తే ఇల్లు కూడా సమాజమే.
బడి కూడా సమాజమే.
ఇల్లు కన్నా బడి కన్నా సమాజం మరింత పెద్దది.
అది పెద్ద ఇల్లు. పెద్ద బడి.

అందుకనే ఒకప్పుడు మన పెద్దలన్నారు.
బాగా ఆలోచించగలిగినవాళ్ళకి
ప్రపంచమంతా ఒకే కుటుంబమని.